## ఎంపిఎల్ పరిశ్రమలో కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కళ్ళకల్ మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాద వశాత్తు కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామ శివారులో గల మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన అజయ్ కుమార్ రౌత్ (46). గత ఐదు సంవత్సరాలుగా ఎంపీఎల్ స్టీల్ పరిశ్రమ లో లోడింగ్,అన్లోడింగ్ పనులు చేస్తూ ఉండేవాడు. శనివారం ఉదయం డీసీఎం వ్యాన్ లో పైపులను లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పైపుల కింద పడిపోయాడు. తీవ్ర గాయాల పాలైన కార్మికుడు అజయ్ కుమార్ ను వెంటనే పరిశ్రమ యాజమాన్యులు చికిత్స నిమిత్తం మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతుడి కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదు రాలేదని ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

## టెన్త్ అడ్వాన్స్ పరీక్షలకు బందోబస్తు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ఈ నెల 3 నుండి 13 వరకు నిర్వహించే అడ్వాన్స్ సప్లమెంటరీ పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాని సిద్దిపేట పోలీస్ కమీషనర్ బి.అనురాధ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.శనివారం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని నాసర్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల కేంద్రం వద్ద 144 సిఆర్‌పిసి సెక్షన్‌ను విధించడమైందని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లు మూసి వేయాలని, పరీక్ష కేంద్రం నుండి సుమారు 5 వందల మీటర్ల వరకు ప్రజలు గుమికూడ రాదని కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఆందోళన చేందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



**ప్రజాపక్షం/ నర్సంపేట:** వర్షాకాలం ప్రారంభమవుతుండడంతో రైతులు విత్తనాల కోసం షాపుల వద్దకు వస్తున్నారని, ఇదే అదునుగా బావించి వ్యాపారులు, డీలర్లు విత్తనాల కొరత సృష్టించొద్దని, నకిలి విత్తనాలను ప్రయోగిస్తే కఠిన చర్యలు తప్పవని నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి, మండల వ్యవసాయాధికారి కృష్ణ కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎరువులు, విత్తనాల షాపుల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం పరిశీలన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి. వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 69వేల మెట్రిక్‌టన్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైస్ మిల్లులలో వరి ధాన్యం నిల్వ చేయడానికి స్థలం లేకపోవడంతో గద్వాల్ 20వేల మెట్రి టన్నులు 10 వేల మెట్టి టన్నులు మహబూబ్ నగర్ 10వేల మెటీరియల్ సిద్దిపేట జిల్లాలకు తరలించామన్నారు. జిల్లావ్యాప్తంగా 334 నుండి 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని నేటితో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు. ఎంపీడీవో రాజిరెడ్డి, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, ఏపీఎం రాములు, వ్యవసాయ విస్తీర్ణధికారి కావేరి, గ్రామ కార్యదర్శి నర్సింలు, సీఈఓ శోభారాణి, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల పొట్ట కొడుతున్నారు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిమెంట్ కంపనీలు గోదాం నుండి సిమెంట్‌ను రిటైల్‌గా అమ్మకూడదని,రిటైల్‌గా అమ్మడం వలన సిమెంట్ షాపులలో పనిచేసే హమాలి కార్మికులకు పని దొరకడం లేదని సిమెంట్ కంపనీలు రిటైల్ అమ్మకాలను నిలిపివేయాలని శనివారం హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో గోదాం ఇంచార్జ్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ కేంద్రంలో సుమారు 40 సిమెంట్ దుకాణములు ఉన్నాయని, ఆ షాపులలో 40 సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి చేస్తూ 250 మంది హమాలి కార్మికులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో కంపనీ గోదాంలు ఏర్పాటుతో హమాలి కార్మికుల పొట్టకొడుతున్నారని,బిర్లా ఎవన్ సిమెంట్ కంపనీ గోదాం నుండి రిటైల్‌గా అమ్మకాలు చేస్తుందని అలా చేయడం వలన హమాలి కార్మికులకు పని దొరకడం లేదన్నారు. హమాలి కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్ల మల్లేశం,జిల్లా సహాయ కార్యదర్శి కర్ణాల చంద్రం, భిక్షపతి, ఐలయ్య, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసం చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/ కటారం:** ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు.శనివారం మండలంలోని అంకూసాపూర్‌శివారులోని అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీ చేసారు.ఆయన మాట్లాడుతూ శుక్రవారం దామరకుంట గ్రామానికి చెందిన కొందరు రైతులు తక్కువ తూకం వేస్తున్నారని దానివల్ల తాము నష్టపోతున్నామని దరఖాస్తు చేసారని తెలిపారు. తనిఖీల్లో దిగుమతి చేసేందుకు లారీల్లో ఉన్న దాన్యం బస్తాలను కలెక్టర్ తీయించి రైతుల సమక్షంలో తూకం వేయించారు.తూకం సక్రమంగానే ఉందని ఆయన పేర్కొన్నారు. పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్,పౌరసరఫరాల అధికారి నర్సింగ రావు,తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న నకిలీ విత్తన గండం

ఇతర రాష్ట్రాల నుండి రవాణా
వరంగల్‌లో రూ.10లక్షల విలువైన విత్తనాలు పట్టివేత
టాస్క్‌ఫోర్స్ బృందాలతోనే అడ్డుకట్ట



**ప్రజాపక్షం/హన్మకొండప్రతినిధి:** ఈ ఏడాది జూన్ రెండవ వారం నుండే రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో గ్రామాలలో అప్పుడే హడావిడి మొదలైంది.ఈ క్రమంలో విత్తన,ఎరువుల దుకాణాల నిర్వాహకులు దూకుడు పెంచారు. జూన్ రెండవ వారంలోనే వర్షాలు పడితే విత్తనాలు విత్తేందుకు అన్నదాతలు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. జూన్ రెండవ వారంలోనే రుతుపవనాలు రానున్నాయని తెలియడంతో విత్తనాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. దీంతో రైతుల అవసరాలు,అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నాసిరకం,కల్తీ విత్తనాలను అంటకట్టేందుకు దళారులు మార్కెట్‌లో సిద్ధంగా ఉన్నారు. ఈ నేపద్యంలో ఎప్పటిలాగే నకిలీ బెడద తప్పదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలో శనివారం వరంగల్‌లో పోలీసులు పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలను పట్టుకోవడం రైతుల ఆందోళనకు కారణమవుతున్నది. నకిలి విత్తన ముఠాల నుండి దాదాపు 10 లక్షల విలువైని 310 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలను,1 లక్షా 10 వేల విలువ గల 122 లీటర్ల గడ్డిమందును పట్టుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సంగెం పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి వాటిని విక్రయిస్తున్న కోడూరి శ్రీనివాసరావును, మరో ఘటనలో మెంతుల రాజేష్‌లను అరెస్టు చేసినట్లు వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరు విక్రయించినా పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. గత సంవత్సరంకూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలో టాస్క్‌ఫోర్స్ అధికారులు పలు చోట్ల దాడులు చేసి నకిలీ విత్తనాలను పట్టుకొని కేసులు నమోదు చేసింది. చాపకింద నీరులా నకిలీ విత్తనాల సరఫరా జరుగుతున్నట్లు స్పష్టమవుతున్నది.

**ఇప్పటికే గ్రామాలకు నకిలీ విత్తనాలు**

జిల్లాలోని పలు మండలాలలో,గ్రామాలలో ఇప్పటికే నకిలీ విత్తనాలు సరఫరా అయినట్లు తెలుస్తున్నది. మండల, గ్రామీణ స్థాయిలో అధికారులనిఘా లేకపోవడం వల్లనే అమాయకులైన రైతులకు తక్కువ ధర,అధిక కాతా,పూత ఆశ చూపి నకిలీ విత్తనాలను అంటగడుతున్నట్టు తెలుస్తున్నది.ఈ విత్తనాలు ఇతర సమీప జిల్లాలైన ఖమ్మం, గుంటూరు ప్రాంతాల నుండి వివిధ కంపెనీల పేరుతో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని విక్రయిస్తున్నారు. పక్క జిల్లాల నుండే కాక మహరాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి కూడా సరఫరా అవుతున్నట్లు తెలుస్తున్నది.ముఖ్యంగా వరంగల్,హనుమకొండ జిల్లాలలోనే కాక మహబూబాబాద్,ములుగు జిల్లాలలో గిరిజనుల అమాయకత్వాన్ని,నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని అంటగడుతున్నారు.ఆయా ఏజెన్సీ ఏరియాలలో ఏకంగా ప్రధాన ఫర్టిలైజర్ షాపులలోనే అనుమానం రాకుండా విక్రయిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు.

**టాస్క్‌ఫోర్స్ బృందాల దాడులతోనే అడ్డుకట్ట**

గత ఏడాది విక్రయించిన విత్తనాల వల్ల మిర్చి పంట పండక అనేక గ్రామాలలో రైతులు నష్టపోయారు. రైతులు ఆందోళన చేసిన సంఘటనలు నెలకొన్నాయి. కేసులు కూడా నమోదు చేశారు. ఈ ఏడాదైనా గ్రామాలలో నిఘా బృందాలను ఏర్పా టు చేసి నకిలీ బెడదను అరికట్టాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారి,ఎస్సై,సీడ్స్ సర్టిఫికేషన్ అధికారితో టాస్క్‌ఫోర్స్ బృందాన్ని,డివిజన్ స్థాయిలో డీఎస్పీ, ఏడిఏ, సీడ్స్ సర్టిఫికేషన్ అధికారి,జిల్లా స్థాయిలో ఎస్పీ,జిల్లా వ్యవసాయ అధికారి,సీడ్స్ సర్టిఫికేషన్ అధికారులు కలిసి టాస్క్ ఫోర్స్ బృందాలుగా పని చేస్తూ ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలపై దాడులు నిర్వహించాలని కోరుతున్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు అండగా ఉంటా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన స్పోర్ట్స్ మీట్ 2024 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్‌లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి పదవులు ఉన్నా, లేకున్నా జర్నలిస్టులతోస్నేహపూర్వకంగా మెదులుతున్నానని, చేదోడు వాదోడుగా నిలుస్తున్నానని అన్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆట విడుపు కావాలన్నారు.స్పోర్ట్స్ మీట్ 2024 పోస్టర్ ను జర్నలిస్టు నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సం ఘాల నాయకులు బీఆర్ లెనిన్, తోట సుధాకర్, గడ్డం కేశవ మూర్తి, మెండు రవిందర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పనుల్లో అలసత్వం సహించేది లేదు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని ప్రభుత్వ పాఠశాలు ఆహ్లాదకర వాతావరణంతో ఆధునికతను సంతరించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ అధికారులు,ఎంపిడిఓతో కలిసి మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనుల పురోగతిని పరిశీలించారు.ఎల్కేశ్వరం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో 3.8 లక్షలు,మండల పరిషత్ పాఠశాలలో 3.94లక్షలు,బొమ్మాపూర్ గ్రామంలో జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 4.55 లక్షలు,మండలకేంద్రంలోని కేజీబివి పాఠశాలలో 3.20 లక్షలతోచేపట్టిన పనులను పరిశీలించారు.కేజీబివిలో బాలికల రక్షణ కోసం ప్రహరీ గోడ నిర్మణం ఆగస్టు15వరకు యుద్ధ పాతిపదికన పూర్తి చేయాలని పంచాయతిరాజ్ అధికారులను ఆదేశిచారు.ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపటిన్ట పనులను జూన్ 20 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.చేపట్టిన మరమ్మత్తులు పనులకు అధనపు నిధుల కొరకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు.మండలంలో మంచి నీరు, విద్యుత్తు, మరుగు దొడ్లు హ్యాండ్‌వాష్ లేని పాఠశాలలు ఉండొద్దని అన్నారు.పాఠశాల పునఃప్రారంభానికి ముందు చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విఓ లను ఆదేశించారు.ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచడంతో పాటు నాన్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. మహాదేవపర్ మండలంలో మొత్తం 26 పాఠశాలల్లో 3 జడ్పిహెచ్‌ఎస్,1 కేజీబివి ఉండగా26 పాఠశాలల్లో 1 కోటి 4 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు చేపట్టినట్లు వివరించారు.డిఆర్‌డిఓ నరేష్,డిఈఓ రామ్ కుమార్, తహసీల్దార్‌ప్రహ్లాద్ రాథోడ్,ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## నేడు అమరవీరుల, ఉద్యమకారుల కుటుంబాలకు సన్మానం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ వేడుకల్ని పురస్కరించుకొని హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులను సన్మానించనున్నారన్నారు. జనగామ నుండి 16 మంది అమరవీరుల కుటుంబాలను ఐదు వాహనాల్లో 102 మంది ఉద్యమకారులు, వారి కుటుంబాలను 2 ఎసి బస్సుల్లో తీసుకెళ్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే విధంగా ప్రత్యేకంగా ఆహ్వానించామని ఆశాలు, ఏపిఎంలు, డిపిఎంలు, ఆరోగ్య సహాయకులు, అధికారులను నియమించి వారితో పంపాలని సూచించారు. తాగు నీరు, తదితర ఏర్పాట్లు అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్లె ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. జిల్లాలోనూ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వయించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటల లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆదేశించారు. గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారం జెండావిష్కరణ చేయాలని, కలెక్టరేట్‌లో ఉదయం 9 గంటలకు జెండావిష్కరణ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగే అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలు అట్టాసంగా, సమర్థవంతంగా నిర్వయించడానికి ఏర్పాట్లు చేయాలని, కుర్చీలు, టెంట్లు, స్టేజ్ అలంకరణ తదితరవి పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అనిల్‌కుమార్, డిఈఓ రాము, డిఏఓ వినోద్‌కుమార్, డిసిఎస్ఓ రోజారాణి పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/శివ్వంపేట:** పిల్లుట్ల గ్రామానికి చెందిన మానెపల్లి మల్లేశం కుటుంబసభ్యులు నాచారం, కొమురవెల్లి దర్శనం కోసంఆటోలో బయలుదేరారు. ఆటో అదుపుతప్పగా కుటుంబసభ్యులు అందరు గాయాలు కాగా మల్లేశం కుమారుడు చరణ్‌కు కంటి వెన్నుముక విరిగింది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ.5వేలు, పిల్లుట్లకు చెందిన చింత స్వామి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.నాయిని దామోదర్‌రెడ్డి, బోను పుల్లయ్య, గ్రాకమిటి ఉపాధ్యాక్షులు పిల్లి శివకుఆర్, సత్యనారాయణ, గుల్లయ్యగారి శ్రీశైలం, పిల్లిమధు, కర్రె శ్రీకాంత్, కమ్మరి సురేశ్, కర్రె ఆంజనేయులుగౌడ్, వార్డుసభ్యులు మల్లేశం ఉన్నారు.

## సకాలంలో పాఠశాలల పనులు

అదనపు కలెక్టర్ పి శ్రీజ



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ పి శ్రీజ వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జవహర్‌నగర్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకూడదని, విద్యార్థులకు ఉపయోగపడే అత్యవసర పనులను త్రాగునీరు, మూత్రశాలల మరమ్మత్తులు, ఎలక్ట్రిఫికేషన్ లాంటి కనీస అవసరాలను అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో ఎంపిక చేసి పూర్తి చేయడం జరుగుతున్నదని తెలిపారు. కెజిబివి వెంకటాపూర్ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మౌళిక సదుపాయాలు కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పనులు పూర్తి చేసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు పాఠశాల పున ప్రారంభం కంటే ముందే పూర్తి చేసుకోవాలని కెజిబివి ప్రత్యేకాధికారిని ఆదేశించారు. జరుగుతున్న పనులను ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తూ నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేయాల్సిందిగా ఏఈలను, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ములుగు, వెంకటాపూర్ మండలాల తాత్కాలిక ఇన్‌చార్జి మండల విద్యాశాఖ అధికారి సూర్యనారాయణ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుండి నూతన చట్టాలు అమలు

జిల్లా జడ్జి రాధాకృష్ణ చవాన్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని నూతన చట్టాల అవగాహన గురించి అధికారులకు సిబ్బందికి విడతల వారిగా శిక్షణ తరగతులకు ప్రత్యేక తరగతులకు జిల్లా జడ్జ్ రాధాకృష్ణ చవాన్ హజరైనారు.జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటుచేసినశిక్షణ తరగతులకుహాజరైన జిల్లా పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి దేశ వ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికి విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా ఆదినియం 2023 వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై అవగహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన ఎస్పీ వివరించారు. అనంతరం జిల్లా జడ్జీ రాధాకృష్ణ చవాన్ మాట్లాడుతూ మారిన సెక్షన్స్ ,చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్షుప్తంఅ వివరిస్తూ గత సెక్షన్లతో పొల్చినప్పుడే తొందరగా అవగతం అవుతాయన్నారు. స్టేషన్ బెయిల్‌కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఏలా తయారు చేయాలి నిందితులకు శిక్షలు ఖారరు చేయడంలో దర్యాప్తు అధికారలు ఏలా వ్యవహించాలని తదితర అంశలపై కొత్త చట్టంలో మార్పులు గురించి వివరించారు. అదనపు ఎస్పీ ఏ సంజీవరావు మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదని అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.ఎస్‌హెఛ్ ఓలు ఎస్ఐలు స్టేషన్ రైటర్స్ ఎస్‌బి ఇన్స్పెక్టర్స్, మల్లేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, లాలూ నాయక్, నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టును త్వరలోనే ప్రారంభిస్తాం

జిల్లా జడ్జి రవీంద్రశర్మ

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** డివిజన్ కేంద్ర పరిధిలోని గ్రామాల ప్రజల సౌకర్యార్థం మంజూరైన కోర్టు భవనాన్ని జిల్లా జడ్జి రవీంద్ర శర్మ పరిశీలించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో ఏర్పాటుచేస్తున్న భవన, గదుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయిన వెంటనే కోర్టును త్వరలోనే ప్రారంభిస్తామని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కనకం రమేశ్, పిల్లి కార్తీక్, ఉపాధ్యక్షుడు మునిగాల రవీందర్, సహాయ కార్యదర్శి గుర్రం బాబు, అనిల్‌కుమార్, నేరేడు కార్తీక్, మహిళా కార్యదర్శి శెమ్మ కుమారి, సభ్యులు ఐలయ్య, మారపాక సృజన తదితరులు పాల్గొన్నారు.

✻ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని జనగామ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి డి. రవీందర్ శర్మ సురేఖ దంపతులు శుక్రవారం స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ చరిత్రను తెలుసుకొని ఆనందించారు. కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీంద్రశర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫారస్సుల అమలుకు డిమాండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట:** స్వామి నాథన్ సిఫారస్సులను తక్షణమే అమలు చేయాలని అఖిల భారత రైతు సంఘం (ఏఐకెఎస్) రాష్ట్ర నాయకులు చిర్ర సూరి డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో డిఏఓ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలోనే స్వామినాథన్ కమీషన్ సిఫారస్సులు అమలుచేసి రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందన్నారు. దళిత, గిరిజన, సన్నకారు రైతులకు ఉచితంగా అందించాలన్నారు. ప్రభుత్వాలు అనేక దశబ్ధాల కాలం సబ్సిడితో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు 40శాతం సబ్సీడీతో ఇచ్చాయని తెలిపారు. కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడానికి, ఉన్న సబ్సీడిలు రద్దు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిని లాగా రైతుబంధును చూపించి రైతులను మోసం చేసిందన్నారు. కేవలం బ్యాంక్‌ల్లో అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల భీమా పథకాన్ని వర్తింపజేశాయి. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి దఫదఫాలుగా మాపీ చేసి అసలు అప్పు అలాగే మిగిలేలా చేసిందన్నారు. ఈ ప్రభుత్వమైన రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రైతులు మేలు జరుగుతుందన్నారు. వరి పంటకు రూ. 500బోనస్ ఇస్తామని చెప్పి వాగ్ధానాన్ని నేటికీ అమలుచేయలేదన్నారు. జిల్లా నాయకులు దార లింగన్న, డివిజన్ నాయకయులు కసుమ మల్లేషం, ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదరిశ అడ్డూరి రాజు, బానోత్ జవహర్‌లాల్ నాయక్, జిల్లా నాయకులు భద్రయ్యచారీ, రాజేందర్, ఉదయ్‌కిరణ్, స్వామి, బన్నిపాల్గొన్నారు.

## మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతు పనుల పరిశీలన

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద నిపుణుల బృందం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ,అన్నారం బ్యారేజీలను ఈఎన్సీ అనీల కుమార్ నేతృత్వంలో న్యాయ నిపుణుల బృందం శనివారం పరిశీలించింది.నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పి రాజా సాకేత్ జలవనరులు,ఎన్ఐటి డబ్ల్యూ జిఎల్ రమణమూర్తిమెకానికల్ శాఖ సత్యనారాయణ,సీఈ సుదాకర్ రెడ్డి,ఎస్ఈ కరుణాకరన్‌లు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మేడిగడ్డ బ్యారేజీలోని ఏడవ బ్లాక్‌లో జరుగుతున్న గేట్ల కటింగ్, షీట్‌ఫైల్స్,గ్రౌటింగ్ పనులతో పాటు అన్నారం బ్యారేజీలో సిసి బ్లాకు,సీ పేజ్, గ్రౌటింగ్ పనులను ఇసుక నిల్వల తొలగింపును క్షత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అన్నారం ఈఈ యాదగిరి ఇజినీరింగ్ అధికారులు ఉన్నారు.

